# Department of Biochemistry conducts CME and Workshop on "Advances in Molecular Genetics and Primer Designing" on Second Foundation Day.

## ఎయిమ్స్‌లో ఘనంగా బయో కెమిస్ట్రీ

## రెండో వ్యవస్థాపక వేడుకలు

బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త

బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో కెమిస్ట్రీ రెండో వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ మెడికల్ బయో కెమిస్ట్రీ ఆఫ్ ఇండియా, తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో శనివారం సిఎంసి, అడ్వాన్స్ ఇన్ మాలిక్యూలర్ జెనెటిక్స్ అండ్ ప్రైమర్ డిజైనింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా, మాలిక్యులర్ బయాలజీ, జెనెటిక్ ఇంజనీరింగ్ రంగాల్లో పురోగతి, వ్యాధి నివారణ, రోగ నిర్ధారణ, చికిత్సలో రోజు వారి క్లినికల్ ప్రాక్టీస్‌ను ఎలా విప్లవాత్మకంగా మార్చిన విధానాన్ని వివరించారు. అలాగే సాదారణ శరీర ధర్మ శాస్త్రం, వ్యాధుల యొక్క పాథోఫిజియాలజీని పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఈ రంగంలో మరింత ఎక్కువ పరిశోధనల




ప్రాముఖ్యతను వివరించారు. ప్రఖ్యాత బయో కెమిస్ట్రీ, మెడికల్ టీచర్ డా॥ ఎం.ఎ.వాసుదేవన్ అడ్వాన్స్ ఇన్ మాలిక్యూటర్ జెనెటిక్స్ అనే అంశంపై వివరించారు. రహస్యాలను విప్పుటకు వారి సహాయపడటానికి ప్రైమర్ డిజైనింగ్‌పై అచరణాత్మక భావాలను నేర్చుకున్నారు.

వార్త Sun, 27 March 2022
https://epaper.vaartha.com/c/67067678